రాగం : తాళం : గానం :

రచన : వారణాసి నాగలక్ష్మి సంగీతం : కె. రామాచారి

# 25. పల్లవి

ప॥ పల్లవి నీవై జతవస్తే పాటను నేనై ప్రవహిస్తా
ఆమని నీవై ఎదురొస్తే పూవనమైనే కుసుమిస్తా
చిరుఆశల మొగ్గలు నిండిన ఆశాలత నీవైతే
ఆనందపు పందిరి వేస్తే ఆసరా నేనందిస్తా ॥పల్లవి॥

చ॥1 కోయిలనే కూర్చోపెట్టి కొత్తపాట నేర్పిస్తా
వసంతాల వన్నెలతో వసుధను నే వర్ణిస్తా
నీ స్నేహపు చిగురుల్లో చిరుమొగ్గను నేనౌతా
పూవైనువు వికసిస్తే పరిమళమై నే వ్యాపిస్తా ॥పల్లవి॥

చ॥2 చిరుజల్లువు నీవైతే, నీరెండై నే వస్తా
హరివిల్లై రంగురంగులా హర్షాన్నే వర్షిస్తా
సాగరమే నీవైతే పున్నమినై నే వస్తా
ఉరకలుగా ఉత్సాహాన్ని ఉవ్వెత్తున అందిస్తా ॥పల్లవి॥